www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
ప్రజా విశ్వంభర
అక్షరం సాక్షిగా..
RNI No : TGTEL/25/A1676
సోమవారం
10-08-2026
సంపుటి : 02 | సంచిక : 28 | పేజీలు : 12 | వెల : 5/-
తెలంగాణ / ఆంధ్రప్రదేశ్



- సనత్‌నగర్‌లో ఏకంగా సగానికి పైగా మాయం
- నేటికి ముగియనున్న సర్ ప్రక్రియ
- ఈ నెల 17న విడుదల కానున్న ముసాయిదా ఓటరు జాబితా
- సనత్‌నగర్‌లో 2,54,030 ఓట్లు ఉండగా 1.16 లక్షల ఓట్లు రద్దయ్యే అవకాశం



రాష్ట్ర రాజధానిలో
40 లక్షల ఓట్లు గల్లంతు

విశ్వంభర, తెలంగాణ బ్యూరో: తెలంగాణలో ఓటర్? జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే(సర్?) కార్యక్రమం సోమవారం ముగియనుంది. ఈ ఏడాది జూన్?లో ఓటరు ప్రక్రియ మొదలు కాగా అప్పటినుంచి పలు కారణాలతో ఆ సర్వేను అధికారులు పొడిగిస్తూ వచ్చారు. బీఎల్?వోలకు అందిన దరఖాస్తుల పరిశీలన అనంతరం హైదరాబాద్ నగరంలో ఓటర్ల సంఖ్య భారీ స్థాయిలో తగ్గనున్నట్టు తెలుస్తోంది. శనివారం సాయంత్రం వరకు నమోదైన లెక్కల ప్రకారం రాజధానిలోని మూడు జిల్లాల్లో 28 నియోజకవర్గాల్లో ఇప్పటికే 1.14 కోట్ల ఓటర్లు ఉన్నారు. వారిలో 40 లక్షల ఓట్లు గల్లంతు కానున్నట్లు అంచనా వేస్తున్నారు. ఆది, సోమవారాల్లో ప్రభుత్వ సెలవు అయినప్పటికీ బీఎల్?వోలు , అలాగే ఉన్నతాధికారులు విధులకు హాజరవుతారని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తెలిపారు. ఇంకా ఎన్యుమరేషన్? ఫారాలు అందించని వారు ఎవరైనా ఉంటే వెంటనే అధికారులకు సమర్పించాలని ఆయన సూచించారు. మరోవైపు ఈ నెల 17న ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. క్యూర్? పరిధిలోని చేవెళ్ల, కల్వకుర్తి, షాద్?నగర్? నియోజకవర్గాల్లో రద్దయ్యే ఓట్లను మినహాయించాలి. మిగిలిన 25 నియోజకవర్గాల్లో ఇబ్రహీంపట్నంలో 21.43 శాతం, బహదూర్‌పురలో 22.38 శాతం ఓట్లు అత్యల్పంగా రద్దు కానున్నాయని అంచనా. అయితే సనత్?నగర్? నియోజకవర్గం విషయానికొస్తే అక్కడ మొత్తం 2,54,030 ఓట్లు ఉన్నాయి. వాటిలో 1.16 లక్షల ఓట్లు అంటే 45.68 శాతం ఓట్లు రద్దు కాబోతున్నాయని సమాచారం. రానున్న రెండురోజుల్లో ఓటరు సంఖ్య 1శాతం పెరగటం లేదా తగ్గడం మాత్రమే జరుగుతుందని తెలుస్తోంది. ఎందుకంటే బోనాల పండుగ ఉండటం వల్ల ఎక్కువ మొత్తంలో హెచ్చుతగ్గులు ఉండవని అధికారులు అంచనా వేస్తున్నారు.

2లో

బోనమెత్తిన భాగ్యనగరం

ఘనంగా లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి అమ్మవారి బోనాలు

తెల్లవారుజాము నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణ

డప్పు చప్పుళ్లు, పోతురాజుల నృత్యాలతో మార్మోగిన లాల్‌దర్వాజా

అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు సురేఖ, పొన్నం ప్రభాకర్

మహంకాళిమాతను దర్శించుకున్న మాజీ మంత్రి కేటీఆర్, మాజీ గవర్నర్ దత్తాత్రేయ

విశ్వంభర, తెలంగాణ బ్యూరో: భాగ్యనగరం బోనమెత్తింది. ఆషాఢ బోనాల సందర్భంగా ఓల్డ్?సిటీ లాల్? దర్వాజా సింహవాహిని అమ్మవారి ఆలయంతో పాటు నగరవ్యాప్తంగా ఉన్న దేవాలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఉదయం 4.30 గంటల నుంచే ప్రత్యేక పూజలు, అభిషేకాలను నిర్వహించారు. ఆలయం తరఫున అమ్మవారికి తొలిబోనాన్ని సమర్పించారు. బోనాల పండుగ సందర్భంగా ఆలయానికి భక్తులు భారీగా తరలివస్తున్నారు. అమ్మవారిని పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు చర్యలు చేపట్టారు. అక్కన్న మాదన్న మహంకాళి అమ్మవారిని మంత్రి శ్రీధర్?బాబు దర్శించుకున్నారు. ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు.

2లో

ఆదివాసీల హక్కుల కోసం పోరాటం..

- ఐటీడీఏల్లో వారికే ప్రాధాన్యం ఉండాలి
- జీసీసీలో రిట్రైర్మెంట్లు తప్ప రిక్రూట్‌మెంట్లు లేవు
- ఆదివాసీలు తెచ్చిన ఉత్పత్తులను అమ్మే పరిస్థితి లేదు
- వాళ్ల ఉత్పత్తులను ప్రభుత్వమే కొనాలి
- ప్రతి ఆదివాసీ బిడ్డ రక్షణ కోసం తెలంగాణ రక్షణ సేన ముందుంటుంది
- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

విశ్వంభర, తెలంగాణ బ్యూరో: ఆదివాసీల కోసం ఏర్పాటు చేసిన ఐటీడీఏల్లో అటెండర్ నుంచి ఆఫీసర్ వరకూ అందరూ ఆదివాసీలో ఉండాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఆదివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో ఆదివాసీ వీరులకు నివాళులు అర్పించారు.

2లో

కృష్ణమ్మ ఉరకలు.. గోదావరి పరవళ్లు..

ప్రాజెక్టుల్లో పెరుగుతున్న నీరు!

శ్రీశైలంలో 878అడుగులకు చేరిన నీటిమట్టం

ధవళేశ్వరం వద్ద భారీ స్థాయిలో కొనసాగుతున్న గోదావరి ప్రవాహం

విశ్వంభర, తెలంగాణ బ్యూరో: రాష్ట్రంలోని ప్రాజెక్టులు మెల్లమెల్లగా నిండుతున్నాయి. కృష్ణా, గోదావరి నుంచి వరద ప్రవాహాలు కొనసాగుతున్నాయి. ఆయా బేసిన్లలోని పలు ప్రాజెక్టులకు గణనీయమైన ఇన్‌ఫ్లోలు కొనసాగుతున్నాయి.

2లో

పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబానికి కేసీఆర్ పరామర్శ

- భావోద్వేగానికి గురైన బీఆర్ఎస్ అధినేత
- రూ.2.25 కోట్ల ఆర్థిక సహాయం చెక్కును కుటుంబ సభ్యులకు అందజేత
- నల్లబెల్లికి భారీగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలు.. స్వల్ప తోపులాట

విశ్వంభర, వరంగల్: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ వరంగల్ జిల్లా నల్లబెల్లిలో పర్యటించారు. ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దశదినకర్మ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. సుదర్శన్‌రెడ్డి కుటుంబసభ్యులను కేసీఆర్ పరామర్శించారు. ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఆయన పిల్లలను, భార్యను దగ్గరకు తీసుకుని ఓదార్చారు. సుదర్శన్‌రెడ్డి లేని లోటు పార్టీకి, నియోజకవర్గానికి తీరనిదని ఆవేదన వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబానికి పార్టీ పరంగా, వ్యక్తిగతంగా ఎల్లప్పుడూ అండగా ఉంటామని కేసీఆర్ భరోసానిచ్చారు. సుదర్శన్ అత్యంత సాదాసీదా జీవితం గడిపారన్నారు. ఈ సందర్భంగా పార్టీ తరఫున రూ.2.25 కోట్ల ఆర్థిక సహాయం చెక్కును కుటుంబసభ్యులకు కేసీఆర్ అందజేశారు.ఈ క్రమంలోనే గులాబీ బాస్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఒకానొక దశలో కళ్లలో నీళ్లు తిరుగుతున్నా తను దు:ఖాన్ని అదిమిపట్టుకుని దిగమింగుతూ.. అక్కడి నుంచి ఎర్రవెల్లికి తిరుగు ప్రయాణం అయ్యారు. కేసీఆర్ రాక నేపథ్యంలో నల్లబెల్లికి భారీగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలు తరలివచ్చారు.

2లో

ఆదివాసీ బిడ్డలకు ప్రపంచస్థాయి అవకాశాలు

- వారిని అభివృద్ధిలో అగ్రస్థానానికి తీసుకెళ్తాం
- గిరిజన సంక్షేమానికి రూ.18,745.16 కోట్ల కేటాయింపు
- గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

2లో

బీజేపీ సంతుష్టీకరణ రాజకీయాలకు వ్యతిరేకం

విశ్వంభర, చంపాపేట్ : బోనాల ఉత్సవాల సందర్భంగా కేంద్ర మంత్రి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల పై తీవ్రవిమర్శలు చేశారు. హిందూ సమాజం, సనాతన ధర్మం విషయంలో ఆ రెండు పార్టీలు సంతుష్టీకరణ రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. హైదరాబాద్‌లో వేలాది ఆలయాలు ఉన్నప్పటికీ బోనాల ఉత్సవాలకు కేటాయిస్తున్న నిధుల పై ప్రభుత్వం పునరాలోచించాలని డిమాండ్ చేశారు.

2లో

మెడికో ప్రియాంక మృతి

- వారం రోజులపాటు మృత్యువుతో పోరాటం
- ఈనెల 3న రాజమహేంద్రవరంలో గాయపడిన ప్రియాంక
- స్కూటీపై వెళ్తుండగా కారుతో ఢీకొట్టిన ఇద్దరు యువకులు

జోగులాంబ గద్వాల జిల్లాకి చెందిన మెడికో విద్యార్థిని ప్రియాంక కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఇవాళ మధ్యాహ్నం 3.25 గంటలకు ప్రియాంక తుదిశ్వాస విడిచినట్లు సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రి వైద్యులు ధ్రువీకరించారు. ఈ నెల 3వ తేదీన ఏపీలోని రాజమహేంద్రవరంలో స్కూటీపై వెళ్తున్న ప్రియాంకను ఇద్దరు యువకులు కారుతో ఢీకొట్టారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ప్రియాంక, వారం రోజులపాటు మృత్యువుతో పోరాడారు. ప్రియాంక స్వస్థలం గద్వాల జిల్లాలోని అయిజ మండలం ఎక్లాస్‌పూర్ గ్రామం. ప్రస్తుతం ఎంబీబీఎస్ పూర్తి చేసి రాజమహేంద్రవరంలో పీజీ చదువుతున్నారు.కిమ్స్‌లో ఉన్న ప్రియాంక మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించనున్నారు. రాజమహేంద్రవరం పోలీసులు, ప్రియాంక తండ్రి వెంకటేశ్ వచ్చిన తర్వాత పోస్టుమార్టం నిర్వహించనున్నారు. ప్రియాంక ప్రమాద ఈ ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రియాంకకు అవసరమైన వైద్య సహాయం అందించాలని సూచించారు. అయితే సికింద్రాబాద్ కిమ్స్ హాస్పిటల్?లో ఆరు రోజులుగా చికిత్స అందించినా ఫలితం లేకపోయింది. కారుతో పలుమార్లు ఢీకొట్టి :.. ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ తెలిపిన వివరాల ప్రకారం ఎంబీబీఎస్ పూర్తి చేసిన ప్రియాంక, రాజానగరంలోని జీఎస్?ఎల్? మెడికల్ కాలేజీలో పీజీ డెర్మటాలజీ విభాగంలో మొదటి సంవత్సరం చదువుతోంది. ఆమె తల్లిదండ్రులు హైదరాబాద్‌లో స్థిరపడ్డారు.